నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
24 జనవరి 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# రైల్వేలో కొలువుల మేళా

**కేవలం పదోతరగతి, ఐటీఐ/డిప్లొమా పూర్తయ్యిందా? మంచి జీతభత్యాలు, భద్రమైన కొలువు కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈ ప్రకటన మీ కోసమే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా....**



మొత్తం ఖాళీలు 5696

ఆర్ఆర్‌బీ రీజియన్ల వారీగా ఖాళీలు

| | | | |
|---|---|---|---|
| సికింద్రాబాద్ | 758 | అహ్మదాబాద్ | 238 |
| అజ్మీర్ | 228 | బెంగళూరు | 473 |
| భోపాల్ | 284 | భువనేశ్వర్ | 280 |
| బిలాస్‌పూర్ | 1316 | చండీగఢ్ | 66 |
| చెన్నై | 148 | గువాహటి | 62 |
| | | జమ్మూ అండ్ శ్రీనగర్ | 39 |
| కోల్‌కతా | 345 | మాల్దా | 217 |
| ముంబై | 547 | ముజఫర్‌పూర్ | 38 |
| పట్నా | 38 | ప్రయాగ్‌రాజ్ | 286 |
| రాంచీ | 153 | సిలిగురి | 67 |
| తిరువనంతపురం | 70 | గోరఖ్‌పూర్ | 43 |

- దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 5696
- **పోస్టులు:** అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ)
- **కేటగిరీ వారీగా పోస్టులు:** జనరల్- 2499, ఎస్సీ- 804, ఎస్టీ- 482, ఓబీసీ- 1351, ఈడబ్ల్యూఎస్- 560, ఎక్స్‌సర్వీస్‌మెన్- 572.
- **పేస్కేల్:** రూ.19,900-63,200/-

## అర్హతలు

- పదోతరగతి లేదా మెట్రిక్యులేషన్‌తోపాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి లేదా మెకానికల్/ ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

**వయస్సు:** 2024, జూలై 1 నాటికి 18- 30 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

## ఎంపిక విధానం

- 21 ఆర్ఆర్‌బీల్లో ఏదో ఒక అర్ఆర్‌బీకి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- మొదటి స్టేజీ సీబీటీ-1
- రెండో స్టేజీ సీబీటీ-2
- కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీబీఏటీ)
- డాక్యుమెంట్ వెరిఫికేషన్
- మెడికల్ ఎగ్జామినేషన్

## సీబీటీ-1

- ఇది కేవలం స్క్రీనింగ్ ఎగ్జామ్ మాత్రమే. దీని ద్వారా అభ్యర్థులను సీబీటీ-2కు ఎంపిక చేస్తారు
- సీబీటీ-1 స్కోర్/మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.
- మొత్తం ప్రశ్నలు- 75, మార్కులు- 75. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/3 మార్కు కోత విధిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు

## సీబీటీ-2

- సీబీటీ-1లో వచ్చిన స్కోర్‌ను నార్మలైజేషన్ చేసి కమ్యూనిటీ వైజ్‌గా సీబీటీ-2కు పంపిస్తారు
- ఖాళీల సంఖ్యను బట్టి 1:15 నిష్పత్తిలో సీబీటీ-2కు ఎంపిక చేస్తారు
- దీనిలో రెండు పార్టులు ఉంటాయి. పార్ట్- ఎ, బి.
- పరీక్ష కాలవ్యవధి రెండున్నర గంటలు
- మొత్తం ప్రశ్నలు 175
- పార్ట్-ఎ లో 100 ప్రశ్నలు ఇస్తారు. దీనికి కేటాయించిన సమయం 90 నిమిషాలు
- పార్ట్-బి లో 75 ప్రశ్నలు ఇస్తారు. దీనికి కేటాయించిన సమయం 60 నిమిషాలు
- పార్ట్-బి కేవలం క్వాలిఫయింగ్ నేచర్ పరీక్ష మాత్రమే. సంబంధిత ట్రేడుల నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- పార్ట్ ఎలో మ్యాథ్స్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.

## కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీబీఏటీ)

- సీబీటీ-2 స్కోర్‌తో పోస్టుల సంఖ్యకు 1:8 నిష్పత్తిలో అభ్యర్థులను సీబీఏటీకి ఎంపిక చేస్తారు.
- దీనిలో విజన్ సర్టిఫికెట్ సమర్పించాలి. దీంతో పాటు బ్యాటరీ టెస్ట్/సెక్షన్ ఆఫ్ సీబీఏటీ వేర్వేరుగా అర్హత సాధించాలి.

**నోట్:** సీబీఏటీ పరీక్షకు 70 శాతం, సీబీటీ-2కు 30 వెయిటేజీ ఇచ్చి డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులను పిలుస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 19
**దరఖాస్తు సవరణలకు:** ఫిబ్రవరి 20-29 మధ్య చేసుకోవాలి
**వెబ్‌సైట్:** https://indianrailways.gov.in

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ